ఓపెన్ జిమ్ ప్రారంభం

బాలానగర్, జనవరి 12 : ఓపెన్ జిమ్‌లు మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పీవీ ఎన్‌క్లేవ్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కాలనీవాసులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామాలు చేసినట్లు అవుతుందన్నారు. ఓపెన్ జిమ్‌ల ద్వారా కాలనీవాసులందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఓపెన్ జిమ్‌ల ద్వారా శరీరానికి కావాల్సిన శ్రమ దొరుకుతుందని తెలిపారు. శారీరకశ్రమ కొరవడడం వల్ల సుఖవ్యాధులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీవీ ఎన్ క్లేవ్ అడ్వైజర్స్ వేణుగోపాల్, నారాయణరావు, అధ్యక్షుడు జగదీశ్, ఉపాధ్యక్షులు రమేశ్ యాదవ్, సెక్రటరీ కేవీ కృష్ణ, జాయింట్ సెక్రటరీ ప్రసాద్, కోశాధికారి నైసిల్, సభ్యులు కృష్ణవేణి, మనీ పాండే, శైలిత, ఆమని, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

కుంగిన రోడ్డు.. అదుపుతప్పిన లారీ

సుభాష్‌నగర్ డివిజన్, సూరారం కాలనీ దయానంద్‌నగర్‌లో ఆదివారం రోడ్డు కుంగిపోవడంతో అదే సమయంలో ఇటుక లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి పక్కన ఉన్న ఇంటి ప్రహారీకి తగిలింది. దీంతో గోడ కూలింది. అయితే.. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. *– జీడిమెట్ల, జనవరి 12*

సేవా కార్యక్రమాలు అభినందనీయం

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

రక్తదాతలు, నిర్వాహకులతో ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్

జగద్గిరిగుట్ట, జనవరి 12 : యువజన దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్, గాంధీనగర్‌లో లయన్స్‌క్లబ్, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన, కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌తో కలసి ఎమ్మెల్యే హాజరై ..రక్తదాతలు, నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో 103మంది రక్తదానం చేయగా 175 మంది కంటి చికిత్స పొందినట్టు సంఘం అధ్యక్షుడు లక్ష్మీనాథ్ తెలిపారు. లయన్స్‌క్లబ్, యువజన సంఘం ప్రతినిధులు పీవీ రాజం, ఎల్లయ్య, సత్యనారాయణ, శివకుమార్, తిమ్మయ్య, నవీన్, వెంకటసాయి, గణేశ్, సలీం, వెంకటరమణ, పద్మ, కమలాబాయి, పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, జనవరి 12 : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సంక్షేమ సంఘాల నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు శంభీపూర్‌లోని కార్యాలయంలో ఆదివారం శంభీపూర్ రాజును కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను పరిష్కరించి, మరిన్ని మౌలిక వసతులను కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన .. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పలువురు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

విలేకరులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మియాపూర్ , జనవరి 12 : సమాజంలో కీలకమైన పాత్రను నిర్వహిస్తూనే ఆరోగ్యం కోసం తగు సమయం కేటాయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో బండారు దవాఖాన సౌజన్యంతో వివేకానందనగర్ డివిజన్‌లో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు , కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 60 మందికి ఉచితంగా గుండె వైద్య పరీక్షలు నిర్వహించినట్లు బండారు దవాఖాన డాక్టర్ సశృత్ కుమార్ పేర్కొన్నారు.

కబ్జాదారులకు వరంగా వరుస సెలవులు..!

- **డీ.పోచంపల్లిలో కొనసాగుతున్న భూ ఆక్రమణలు..**
- **అధికారుల తీరుపై అనుమానాలు!**

డీ-పోచంపల్లి సర్వే నం.120లోని ప్రభుత్వ భూమిని ఆక్రమణకు సిద్ధం చేస్తున్న దృశ్యం

దుండిగల్, జనవరి 12 : సంక్రాంతి పండుగ సెలవులు కబ్జాదారులకు వరంగా మారాయి. దీంతో గండిమైసమ్మ-దుండిగల్ మండల పరిధిలోని భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. గండిమైసమ్మ-దుండిగల్ మండలం, డి-పోచంపల్లిలో సర్వే నంబర్ 120లో ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు స్థానికంగా కొందరు వ్యక్తులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడి భూములకు విపరీతమైన డిమాండ్ రావడంతో అవకాశం దొరికిన ప్రతిసారి ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు అక్రమార్కులు సరికొత్త ఎత్తుగడలను వేస్తున్నారు. ఇతర సర్వే నంబర్లలో పత్రాలను చూపుతూ ఇక్కడి భూములను కొల్లగొడుతున్నారు. ఇందుకు రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే కొందరు సహకరిస్తుండడంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములు కొల్లగొడుతున్నారు. ప్రభుత్వ భూముల్లో ఇటీవల రెండు దఫాలుగా కొందరు కంటైనర్లను వేసి ఆక్రమించేందుకు యత్నించగా, మళ్లీ అదే స్థలంలో ఆదివారం బేసిమెంట్లు ఏర్పాటు చేసేందుకు తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇదే విషయంపై గండిమైసమ్మ-దుండిగల్ రెవెన్యూ అధికారులను వివరణ కోరేందుకు యత్నించగా వారు స్పందించకపోవడం గమనార్హం. ..కాగా సర్వే నంబర్ 120 లో భూములను ఆక్రమించేందుకు యత్నిస్తున్న వ్యక్తులు గతంలో సర్వే నంబర్ 158, 159,161 పట్టా భూమి పేరుతో సర్వే నంబర్ 157లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడండి..

గండిమైసమ్మ-దుండిగల్ మండల పరిధిలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి కాపాడాలని స్థానికులు వేడుకుంటున్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది అక్రమార్కులను ప్రోత్సహించడమే పనిగా పెట్టుకున్నారని, వారితో చేతులు కలిపి ప్రభుత్వ భూములను కొల్లగొట్టి లక్షలాది రూపాయలను దండుకుంటున్నారని వాపోతున్నారు. భవిష్యత్ తరాల కోసమైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సంక్షేమ సంఘాల అభ్యున్నతికి కృషి

కుత్బుల్లాపూర్ విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్, జనవరి 12 : చింతల్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ సంఘాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, తనపై నమ్మకంతో మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కిశోర్‌చారి, కమలాకర్, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బాలరాజుచారి, సభ్యులు ఉపేంద్రచారి, ఉమామహేశ్వరచారి, భిక్షపతిచారి, కృష్ణమాచారి, జయంచారి,సదానంద్‌చారి, నరసింహచారి పాల్గొన్నారు.

షాపూర్‌నగర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

దుండిగల్, జనవరి 12 : సూరారం డివిజన్, షాపూర్‌నగర్‌లో సీఐటీయూ కార్యాలయం ప్రాంగణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక డీవైఎఫ్ఐ, సీఐటీయూ, ఐద్వా కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. లక్ష్మణ్, స్వాతి, అంజయ్య, శ్రీను, కరుణాకర్, జమున, సిమ్రాన్, నాగరాజు, శ్రీనివాస్, సైదులు, నవీన్, మైసయ్య, సత్యం, వెంకన్న,లక్ష్మి, సింధు, ఉమ పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను రద్దు చేయాలి

బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్‌గౌడ్

దుండిగల్, జనవరి 12 : ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్ అన్నారు. ఆదివారం గాజులరామారం డివిజన్‌లోని బ్లూ ఇండియా పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకుడు సతీశ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 30మంది కార్యకర్తలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జనాభా దామాషా ప్రకారం వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు ఏర్పాటు చేయబడ్డదే బ్లూ ఇండియా పార్టీ అన్నారు. ఈ సందర్భంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్ అమీనుద్దీన్, ప్రధాన కార్యదర్శి భూపాల్, జాతీయ అధికార ప్రతినిధి మధు, భూంపల్లి, నాయకులు మహేశ్, అజయ్, వికాస్, చంద్రకాంత్, శ్రీకాంత్, రాజు, ఆనంద్, షాబుద్దీన్, రాజేశ్, దేవదాస్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

బాధిత మహిళకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న శివాజీరాజు, తదితరులు

కుత్బుల్లాపూర్, జనవరి 12 : కొంపల్లి మున్సిపాలిటీ ఉమామహేశ్వర కాలనీకి చెందిన పెన్మత్స ప్రభావతి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకుంది. ఒంటరి మహిళతో పాటు ది వ్యాంగురాలు కావడంతో నిరుపేద కుటుంబానికి చేయూతను అందించేందుకు క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు పొత్తూరి శివాజీరాజు నేతృత్వంలో ఆదివారం ప్రతినిధులు బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించి.. రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. నిరుపేద క్షత్రియులకు విద్య, వైద్యం విషయంలో తాము ముందుండి పని చేస్తామని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నరేందర్‌రాజు, వెంకటరాజు పాల్గొన్నారు.

హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం

జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం చైర్మన్‌గా టి.రాజేశ్వరరావు, సెక్రటరీగా డి.బాలరాజుతోపాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. *– కుత్బుల్లాపూర్, జనవరి 12*

కొంపల్లిలో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్, జనవరి 12 : మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పెద్దపల్లి జిల్లా దమరకుంట గ్రామానికి చెందిన పెంట సుధాకర్(40) కొంపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో పని చేసుకుంటూ అక్కడే ఉంటున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసైన సుధాకర్ ఆదివారం కొంపల్లి బ్రిడ్జి సమీపంలో పడి ఉన్నాడు. గమనించిన మున్సిపల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వామి వివేకానంద సేవలు స్ఫూర్తిదాయకం

పలు ప్రాంతాల్లో ఘనంగా జయంతి వేడుకలు.. పాల్గొన్న పలువురు

దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి , తదితరులు

వివేకానందనగర్ డివిజన్‌లో వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పించిన కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు, పార్టీ శ్రేణులు

దుండిగల్, జనవరి 12 : యువతకు స్ఫూర్తిదాత స్వామి వివేకానంద అని దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ నేత నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకొని భౌరంపేట్‌లో ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మన్నె శేఖర్‌ముదిరాజ్, ఫణి శర్మ, జితేందర్‌రెడ్డి, కటకం వీరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీకాంత్, నానిరెడ్డి, దేవేందర్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

- రంగారెడ్డినగర్ డివిజన్‌లో జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్.. నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు వేణు, మోతే శ్రీనివాస్‌యాదవ్, బాలరాజ్, రమేశ్‌ముదిరాజ్, వేణు, రాకేశ్, తోకల శ్రీను, జ్ఞానేశ్వర్‌రెడ్డి, సుధాకర్, యాదిరెడ్డి, మల్లేశ్, ప్రవీణ్, రఘు, నర్సింహ, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డా.ఎంఆర్ఎస్ రాజు , రామనారాయణ, భూర్ల ర వీంద్ర, సూర్యనారాయణ, కాటేపల్లి సత్య, మైలారం అశోక్, భాస్కర్‌రావు, శ్రీనివాస్, రామకిశోర్, వెంకటేశ్, శ్రీనివాస్, కిరణ్, నాగేశ్వర్‌రావు, ధరుణ్, తదితరులు పాల్గొన్నారు.
- కేపీహెచ్‌బీ కాలనీ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేక్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యపాగ శ్రీనివాస్, కార్యదర్శి అనిల్, సావిత్రి, శోభమ్మ, రవీందర్, జగన్, బాలకృష్ణ, రమేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.
- జేఎన్‌టీయూహెచ్‌లో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు నితిన్‌రెడ్డి, దుర్గాప్రసాద్, హేమంత్, సిద్ధార్థ్, బాలాజీయాదవ్, లోకేశ్, ప్రణయ్, సాయినాథ్, దిలీప్‌లు ఉన్నారు.

నిజాంపేట్ కార్పొరేషన్, ప్రగతినగర్‌లో జరిగిన వివేకానంద జయంతి వేడుకల్లో డా.ఎంఆర్ఎస్ రాజు, తదితరులు

మూసాపేట డివిజన్, మారుతీనగర్ కూడలి వద్ద వివేకానందుని విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, గోపాల్, తూముశైలేశ్, తదితరులు

వివేకానందనగర్ డివిజన్‌లో..

- మియాపూర్ : వివేకానందనగర్ డివిజన్, వివేకానందనగర్ కాలనీలో వివేకానందుడి విగ్రహానికి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి , మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీశ్‌రావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఆంజనేయులు , సతీశ్‌కుమార్, జగదీశ్ గౌడ్, కృష్ణారావు, యశ్వంత్, రవీంద్రరావు, రమణారెడ్డి, శ్రీనివాస్, జగదీశ్, రవి, అనిల్, మల్లేశ్, హరి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.
- అల్లాపూర్ : మూసాపేట డివిజన్, మారుతీనగర్ కూడలి వద్ద మాజీ కార్పొరేటర్ తూముశ్రావణ్‌కుమార్ వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తూముశైలేశ్, పంచశీల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నేతలు

రేషన్ బియ్యం పట్టివేత..ఇద్దరు అరెస్టు

ఘట్‌కేసర్, జనవరి 12: రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 3.5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం..అవుషాపూర్‌లో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం, మల్కాపురం జోగ్య తండాకు చెందిన గుగులోతు నందియా , గుగులోతు కిషన్ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో వారిని అరెస్ట్ చేశారు. వారి నుంచి 3.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

మల్లంపేట్ కేవీఆర్ వ్యాలీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం కాలనీలో పాదయాత్ర చేస్తున్న మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కృష్ణవేణికృష్ణ, తదితరులు

దుండిగల్, జనవరి 12 : మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని దుండిగల్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణి కృష్ణ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధి, 26వవార్డు మల్లంపేట్‌లోని కేవీఆర్ వ్యాలీలో రూ.70లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు, రూ.35లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణతో కలిసి ఆమె ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ప్రాంతాల అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ అర్క జీతయ్య, దూలపల్లి కౌన్సిలర్ కిరణ్, నాయకులు సంగొల్ల తిరుమలేశ్, అక్కమొల్ల భిక్షపతి, శ్రీశైలం, మల్లేశ్, వివిధ కాలనీ ప్రెసిడెంట్లు, కాలనీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలను రక్షించుకోవాలి

రామంతాపూర్,జనవరి12: మన సంస్కృతిసంప్రదాయాలను మనమందరం రక్షించుకోవాల్సిన అవసరముందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు వేసిన ముగ్గులు,గంగిరెద్దుల ఆటలు, హరదాసుల కథలు ఆహుతులను ఎంతో ఆకర్శించాయి. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే బహుమతులతో పాటు రూ. 10వేల నగదును అందజేశారు.కార్యక్రమంలోట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి, అసోసియేషన్ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి,ఇంటెలిజెన్స్ డీఎస్పీ నర్సింహారెడ్డి,శిల్పారెడ్డి, నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, వీరారెడ్డి, అర్జున్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఉప్పల్ శిల్పారామంలో ..

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం సంక్రాంతి సంబురాల్లో భాగంగా గంగిరెద్దులు,హరిదాసులు,బుడుబుక్కల,జంగ మదేవరలు,పిట్టల దొర, ఎరుకలసాని,విన్యాసాలు ఆహుతులను ఎంతో ఆకర్శించాయి. భోగిపాటలు, గోదాకల్యాణం, కూచిపూడి నాట్యం,భరత నాట్యం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాగద్వీరి, వరుణప్రియ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 12 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి.(కేజీ-రూపాయలలో....)

టమాట కిలో రూ.11, వంకాయ 23, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 40, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 37, కాలీఫ్లవర్ 30, దొండ 48, చిక్కుడు 45, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 35, క్యాప్సికం 45, ఆలుగడ్డ 32, కీరా 31, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ (1) 20, కందగడ్డ 65, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 35, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 37, ముళ్లంగి (1) 6, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, పచ్చి బఠానీ 50, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 80, వెల్లుల్లి 320, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.